చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడ లోన
చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడ లోన......1

రాగి బింద తీసుక రమణి నీళ్ళకు వోతే
రాములోరు ఎదురయే నమ్మో ఈ వాడ లోన
చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడ లోన.......2

వెండి బింద తీసుక వెలది నీళ్ళకు వోతే
వెంకటేశు డెదురాయే నమ్మో ఈ వాడ లోన
చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడ లోన .......3

బంగారు బింద తీసుక బామ్మా నీళ్ళకు వోతే
భగవంతుడెదురాయే నమ్మో ఈ వాడ లోన
చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడ లోన ........4

పగిడి బింద తీసుక పడతి నీళ్ళకు వోతే
పరమేశు డెదురాయే నమ్మో ఈ వాడ లోన
చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడ లోన ........5

ముత్యాల బింద తీసుక ముదిత నీళ్ళకు వోతే
ముద్దుకృష్ణుడెదురాయే నమ్మో ఈ వాడ లోన
చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడ లోన .......6

Sakalam
All About Hinduism